www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 243 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 శనివారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 243 | Rangareddy | Editor : Yela.Purushotham | 22 Saturday,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



## గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట

### గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం





- గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత
- గిరిజన, చెంచులకు పక్కా ఇండ్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్ల మంజూరు
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 నగర నిజం:**గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు .శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గిరిజన చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గిరిజన చెంచులకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్క ఇండ్లను నాణ్యతతో కూడుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీలో ఇప్పటికే 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 10 లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పెద్ద మొత్తంలో 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన వేశారని, నెలకు 6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళమని పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేదని ఇట్టి విషయాలు మీరు అర్థం చేసుకోవాలని స్పీకర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుపడగానే మీకు ఇస్తామన్న అన్ని హామీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... గిరిజన చెంచులకు ఇల్లు కలిగి ఉండడం ఒక కళ అన్నారు. జిల్లాకు గిరిజనుల కోసం 521 ఇళ్ళను ప్రత్యేక కోటా కింద మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీవాసులకు 29 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పకడ్బందీగా నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.పట్టాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిటి డబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఏరోస్పేస్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం





- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- కవితకు ఘన స్వాగతం పలికిన మహిళలు
- ఎలిమినేడు గ్రామంలో కల్వకుంట్ల కవిత పర్యటన

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 ( నగరనిజం ) : ఏరోస్పేస్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఎలిమీనేడూ గ్రామంలో ఏరోస్పేస్ పేరుతో భూములు తీసుకున్నదని, కానీ ఇప్పటివరకు ఒక్క కంపెనీ కూడా నెలకొల్పలేదని విమర్శించారు. భూసేకరణ జరిగి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని వాపోయారు. భూ నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూ నిర్వాసితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగేంతవరకు జాగృతి అండగా ఉంటుందని తెలిపారు. భూ నిర్వాసితుల తరఫున తెలంగాణ జాగృతి పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన జాగృతి పోరుబాట పట్టిందన్నారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి, జాగృతి సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 30 న జరుగు బీసీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**ఖమ్మం : (నగర నిజం బ్యూరో )నవంబర్ 21:** కొత్తగూడెం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు అధ్యక్షతన నవంబర్ 30న ఖమ్మం లోనే గుర్రం జగన్మోహన్ రావు గార్డెన్ లో జరుగు బీసీ ఎస్సీ ఎస్టీ జేఈసీ ఆవిర్భావ సదస్సును జయప్రదం కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడకంటి రాంబాబు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో ముదిరాజుల జనాభా అన్ని కులాల కంటే పెద్ద సంఖ్యలో ఉందని కానీ రాజ్యాధికారంలో వన్ పర్సెంట్ లోకి పోవటానికి కారణం ఏమిటో ఇకనైనా ముదిరాజులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది తోటి కులాలైనా ఎస్సీ ఎస్టీ బీసీ సమూహాన్ని ఏకం చేయాల్సిన బాధ్యత ముదిరాజుల పైనే ఉందని అప్పుడు మాత్రమే రాజ్యాధికారాన్ని కైవసం చేసుకొని పేద ప్రజలైన దళిత



బహుజన జాతుల విముక్తి జరుగుతుందని అన్నారు . అందుకొరకు ఖమ్మం ప్రాంతంలో బహుజన జాతులు ఐక్యమై బహుజన రాజ్యాన్ని సాధించుకునేందుకు 30న సదస్సును జయప్రదం చేయాలని అన్నారు . మరో వక్త పగడాల మల్లేష్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు బీసీ ఉద్యమ రూపాన్ని కొనసాగించాలని కలిసివచ్చే అన్ని అణగారిన కులాలను కలుపుకొని ఈ పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు . బీసీ నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవం కొరకు జరిగే బీసీ రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని సూచించారు . బి.సీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ములకలపల్లి సంఘమహేశ్వరరావు మాట్లాడుతూ ఇకనైనా ముదిరాజులు మేల్కొని మన ఓట్లు మనమేసుకుని రాజులం కావాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మామిడి వెంకటేశ్వర్లు , నల్ల శేషయ్య , తిప్పట్ల నరసింహారావు , నాచబోయిన నరేష్ , ముద్రబోయిన అప్పారావు , గాదె రాంబాబు , అక్కి కోటయ్య తదిరులు పాల్గొన్నారు .

## కూకట్పల్లిలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నగర నిజం ప్రతినిధి):**కూకట్పల్లి నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు కు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బండి రమేష్ హాజరై తూము వేణుకి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పార్టీ కోసం



నిరంతరం కృషి చేస్తున్న వేణు గారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్లు, కూకట్పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరితో పాటు వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేణు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వేడుకలలో కేక్ కట్ చేసి హర్షాతిరేకంగా జరుపుకున్నారు.

## ఉచిత బస్సుతో మహిళలకు ఆదాయం చేకూరుతుంది





- మాజీ శాసనసభ్యులు

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం,నవంబర్ 21, (నగరనిజం) :** ఉచిత బస్సుతో రాష్ట్రంలో ఉన్న మహిళలకు నెలకు మూడు నుంచి నాలుగు వేల రూపాయల వరకు ఆదాయం చేకూరుతుందని మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలో కేఎల్ఆర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహేశ్వరం డిపో ద్వారా ఉచితంగా 36,000 మంది పైచిలుకు మహిళలు గమ్యస్థానాలకు చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి త్వరలో మహేశ్వరం కందుకూరు మండలాల పరిధిలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి సుభాష్ పట్టణ శాఖ అధ్యక్షుడు బంగరిగల్ల లాజర్, దోమ శ్రీనివాస్ రెడ్డి, కాకి ఈశ్వర్, గోపాల్ నాయక్, పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**కొల్లాపూర్ నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** పాన్ గల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంట లో శుక్రవారం నుండి ప్రత్యేక తరగతులకు హాజరువుతున్న 10వ, తరగతి విద్యార్థులకు బాదగౌని శారద, కుమార్ గౌడ్ ఆర్థిక సహకారం తో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం మార్చి 16 వరకు కొనసాగుతుంది. గత సంవత్సరం నుండి అల్పాహారానికి మరియు 10వ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తున్న ఎన్ ఆర్ ఐ బాదగౌని అజయ్ గౌడ్, మానస, అనూష లను మండల విద్యాధికారి ఆనంద్ అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సెక్యానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష నిబంధనతో ఆందోళనలో ఉపాధ్యాయులు

- **టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినయింపు ఇవ్వాలి**
- **పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్**



నవంబర్ 21,మహబూబ్ నగర్(నగరనిజం ప్రతినిధి) ఉపాధ్యాయ అర్హత పరీక్ష( టెట్)నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని పిఆర్టి యు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 1,2025న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగలంటే రెండేళ్ల లోపు విధిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలనేది యావత్తు ఉపాధ్యాయ లోకానికి మనోవేదనకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.2010 కు ముందు ఉపాధ్యాయులుగా నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి,పిఅర్ టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ లు చేస్తున్న ప్రాతినిధ్యంకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు.ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని టెట్ నుండి టీచర్లను మినహా యిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని డిమాండు చేశారు. రెండు,మూడు దశాబ్దాల సర్వీసు కలిగిన ఉపాధ్యాయులు ప్రస్తుతం టెట్ రాసి పాస్ కావడం అనేది ఇబ్బందికరమైన విషయమన్నారు.విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 23 అండర్ 2 సెక్షన్ ను సవరించి 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుండి.మినహాయింపు ఇస్తూ చట్ట సవరణ చేయాలని కోరారు.

# బస్టాప్‌లో మద్యం దుకాణం.... ఈవ్ టీజర్లతో మహిళల ఆందోళన





- **శంషాబాద్ బస్టాప్ వద్ద నుండి మద్యం దుకాణాన్ని తరలించాలని హిందుత్వవాదుల డిమాండ్**
- **ఆర్జీఐఏ పోలీసులతో పాటు ఎక్సైజ్ పోలీసులు, మున్సిపల్ అధికారులకు వీహెచ్పీ, బజరంగ్ దళ్ నేతల విజ్ఞప్తి**
- **బస్టాపు వద్ద మద్యం దుకాణాల కారణంగా మహిళలు ఈవ్ టీజింగ్ కు గురవుతున్నారని ఆందోళన**

**రాజేంద్రనగర్,నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై బస్ స్టాప్ లో ఉన్న మద్యం దుకాణాలను తక్షణమే ఎత్తివేయాలని పలు హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బస్టాపు వద్ద మద్యం మద్యం దుకాణాలు ఉండడంతో బస్ కోసం వేచి చూసే మహిళలు, బాలికలు మందుబాబుల ఈవ్ టీజింగ్ బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులతో పాటు ఎక్సైజ్ పోలీసులు, శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ కు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నేతలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై బస్ స్టాప్ ఏర్పాటు చేశారు. అయితే బస్ స్టాప్ వద్దనే మద్యం దుకాణాలు ఉండడంతో మహిళలతో పాటు కళాశాలలకు వెళ్లే బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా విభాగ్ కార్యదర్శి మండల్ రాజు, మహేశ్వరం జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్, జిల్లా సహకన్వీనర్ మండల్ ఈశ్వర్, మహేశ్వరం జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ రామ్ రెడ్డి, శంషాబాద్ దగ్గర ప్రకండ ఉపాధ్యక్షుడు దూడల సందీప్ గౌడ్, శంషాబాద్ ప్రకండ గో రక్ష ప్రముఖ కోడూరు ఉదయ్ కిరణ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండలం అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు షాపూర్ బాలు గౌడ్, సంయోజక్ మహేందర్, పెద్ద గోల్కొండ విశ్వహిందూ పరిషత్ కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి తదితర నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాప్ వద్ద మద్యం దుకాణాలు ఉండడంతో మందుబాబులు అక్కడ తిష్ట వేసి బస్టాప్ లో వేచి చూసే మహిళలు, బాలికలను లక్ష్యంగా చేసుకొని ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల నిత్యం బస్ స్టాప్ లో బస్సుల కోసం వేచి ఉండాలంటే మహిళలు, బాలికలు ఆందోళన చెందుతున్నారని వారు వాపోయారు. ఈ తరుణంలో శంషాబాద్ వద్ద బస్టాప్ లో మహిళలు, కళాశాల బాలికలకు ఇబ్బందికరంగా మారిన మద్యం దుకాణాలను తక్షణమే అక్కడి నుండి ఎత్తివేయాలని బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా విభాగ్ కార్యదర్శి మండల్ రాజు, మహేశ్వరం జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్, జిల్లా సహకన్వీనర్ మండల్ ఈశ్వర్, మహేశ్వరం జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ రామ్ రెడ్డి, శంషాబాద్ దగ్గర ప్రకండ ఉపాధ్యక్షుడు దూడల సందీప్ గౌడ్, శంషాబాద్ ప్రకండ గో రక్ష ప్రముఖ కోడూరు ఉదయ్ కిరణ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండలం అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు షాపూర్ బాలు గౌడ్, సంయోజక్ మహేందర్, పెద్ద గోల్కొండ విశ్వహిందూ పరిషత్ కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులతో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మద్యం దుకాణాలను ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘాల విజ్ఞప్తికి స్పందించిన అధికారులు.... పరిశీలించి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.





# ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ గెలవదు

### పట్నం బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్ష,కార్యదర్శులతో సమావేశం

- **420 హామీలు నెరవేర్చే వరకూ వెంటాడుతూనే ఉంటాం**
- **బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 ( నగరనిజం ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... గత ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధపు మాటలకు మోసపోయామని గ్రామీణ ప్రజలు గ్రహించారని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గద్దెనెక్కగానే ప్రజలను వంచించారని ఆయన మండిపడ్డారు. హామీల అమలు గురించి ప్రతిపక్షాలు, ప్రజలు నిలదీస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు. మంత్రి సీతక్కను తమ కష్టాల గురించి రైతులు నిలదీస్తే తాగుబోతులంటూ వారిని తిట్టడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం, ఈ ఫార్ములా, ఫోన్ ట్యాపింగ్ అంటూ రోజుకో కొత్త కథలు అల్లి ప్రజలను పక్కదోవ పట్టించడానికి హామీలు ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కరెంటును ఆగమాగం చేసారని, రెండుసార్లు రైతు బంధు ఎగగొట్టారని, క్వింటాలుకు 500 సబ్సిడీ ఇవ్వలేదని, సగం మందికి రుణమాఫీ చేయలేదని, యూరియా కోసం అరిగోస పెట్టించారని, పత్తి, మక్కలు, వడ్లు కొనడం లేదని, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదని, సాగునీటి ప్రాజెక్టులను మూలన పడేసారని మంచిరెడ్డి ప్రజలకు గుర్తు చేశారు. మహిళలకు నెలకు రూ. 2500 ఎగనామం పెట్టి, బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కానుకలు, రంజాన్ తోఫాలు ఎగ్గొట్టి స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఒక్కో చీర పంపిణీ చేసి మహిళలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, వృద్ధులకు నాలుగు వేల పింఛన్, వికలాంగులకు ఆరు వేల పింఛన్ తదితర 420 హామీలను నెరవేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటామన్నారు. గ్రామాల వారీగా కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై చర్చించాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, చిలుకల బుగ్గరాములు, చీరాల రమేష్, కార్యదర్శులు పాశ్చ బాష, బహదూర్ నాయక్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, భీమ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన అప్పంపల్లి విద్యార్థి





- **మరికల్ నోబెల్ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న నీదిష్ సాయి**
- **విద్యార్థికి అభినందనలు తెలిపిన కరస్పాండెంట్,ప్రిన్సిపల్**

**నవంబర్ 21,(నగరనిజం ప్రతినిధి)** జాతీయస్థాయి అబాకస్ కాంపిటీషన్ 16,నవంబర్ 2025 చెన్నైలో జరిగాయి.ఈ సందర్భంగా నారాయణ పేట్ జిల్లా మరికల్ నోబెల్ హైస్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న అప్పంపల్లికి చెందిన నీదిష్ సాయి చెన్నైలో జరిగిన అభకస్ పోటీలలో పాల్గొన్నాడు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన నిధిష్ సాయికి ప్రశంస పత్రాన్ని అందించారు.ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థికి కరస్పాండెంట్,ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెల్పుతు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనిల్,ప్రిన్సిపల్ నవనీత మరియు ఉపాధ్యాయులు జ్యోతి,రేణుక,రఘు,సాధిక్,అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యుమెంట్లతో మోసాలు

- **బట్టబయలు చేసిన కీసర పోలీసులు,**

**మేడ్చల్ కీసర నవంబర్ 21 (నగరనిజం)** మేడ్చల్ జిల్లా: కీసరలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నకిలీ డాక్యుమెంట్ల గుట్టు రట్టయ్యింది.మేడ్చల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో సంఘటన మారువకముందే కీసరలో నకిలీ వ్యవహారం బట్టబయలైంది.పొలిసిలు తెలిపికన వివరాలప్రకారం కాప్రా నివాసి వృద్ధ మహిళ రత్నాకరం కోటేశ్వరి ఫిర్యాదు మేరకు, ఆమె భర్త రాజు 1989లో కొనుగోలు చేసిన నాగారం, భావాని నగర్‌లోని 159 గజాల ప్లాట్‌ను, కొంత మంది నిందితులు అసలు పేర్లు మార్చి, నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు ప్రయతినించడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఇట కేసు దర్యాప్తులో మొహమ్మద్ పాషా, సత్తు మహేష్, కిరణ్ మరియు వారి అనుచరులు కలిసి ఆ భూమికి సంబంధించి నకిలీ డాకుమె ంట్లు తయారు చేసి, డాకుమెంట్ రైటర్లు సహకారంతో, అప్పటి సబ్ రిజిస్టర్ తో కుమ్మక్కై, పిర్యాదిదారు ( రత్నాకరం కోటేశ్వరి ) స్థలాన్ని తమ అనుబంధవారిపై రిజిస్ట్రేషన్ చేశా రు.

# శంషాబాద్ విమానాశ్రయం వద్ద రవాణా శాఖ అధికారుల స్పెషల్ డ్రైవ్





- ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ ట్రాఫిక్ పోలీసులు,జీఎంఆర్ రక్షా సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన రవాణా శాఖ అధికారులు
- రవాణా శాఖ అధికారి (ఎంవీఐ) సాయి కృష్ణవేణి ఆధ్వర్యంలో తనిఖీలు
- ప్రైవేట్ టాక్సీలు, క్యాబులను లక్ష్యంగా చేసుకొని స్పెషల్ చేపట్టిన ప్రమాణ శాఖ అధికారులు
- నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించిన రవాణా శాఖ అధికారులు

**రాజేంద్రనగర్,నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల భద్రతకు పెద్ద పీఠ వేయడానికి జీహెచ్ఐఏఎల్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు విమానాశ్రయానికి ప్రయాణికులను తరలించే ప్రైవేట్ టాక్సీలు, క్యాబులను లక్ష్యంగా చేసుకొని ట్రాఫిక్ పోలీసులు, జీఎంఆర్ రక్షా సిబ్బంది తో కలిసి శుక్రవారంనాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు రవాణా శాఖ అధికారులు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలోని అరైవల్ ప్రాంగణంతో పాటు పార్కింగ్ ప్రాంతాల్లో క్యాబ్ మరియు వివిధ ప్రైవేట్ టాక్సీల డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు రవాణా శాఖ శంషాబాద్ జోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) సాయి కృష్ణవేణి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు.... శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణికులను తరలిస్తున్న వివిధ క్యాబుల తో పాటు ప్రైవేట్ టాక్సీ లను విస్తృతంగా తనిఖీ చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణికులను తరలించే ప్రైవేటు టాక్సీలు, క్యాబ్ వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు, మసకబారిన, విరిగిపోయిన నెంబర్ ప్లేట్లను ఉపయోగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ జోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణవేణి తీవ్రంగా హెచ్చరించారు. ఇకనుండి శంషాబాద్ విమానాశ్రయం వద్ద తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని సాయి కృష్ణవేణి ప్రకటించారు. నిబంధనలను ఉల్లంఘించే క్యాబ్ డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రవాణా శాఖ నిబంధనలు ముల్లంగించే వారికి భారీగా జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని కూడా ఆమె హెచ్చరించారు. ప్రయాణికుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సాయి కృష్ణవేణి తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని పలు వాహనాలను గుర్తించిన అధికారులు.... వెంటనే నెంబర్ ప్లేట్లను సరిచేసుకోవాలని సూచించారు.






# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు చేయూత





- **కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సేవా కార్యక్రమం**

కుత్బుల్లాపూర్ నవంబర్ 21 (నగర్ నిజం ప్రతినిధి ):తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని అగ్ర ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత కోసం అండగా నిలుస్తూ, ప్రజల సంక్షేమానికి కట్టుబడి కొనసాగుతోంది.నేడు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరియు బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సహకారంతో, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ సారథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం రూ.5,50,000 (ఐదు లక్షల యాభై వేల రూపాయలు) మంజూరు చేయబడిన లేఖను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ బి బ్లాక్ అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, లబ్ధిదారులు అయిన మూసాపేట నివాసులు మాదాసు పుల్లమ్మ, చిర్ల మల్లేష్ కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కష్టకాలంలో చేయూతనందించిన ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు."కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన నిలుస్తుంది ఇ ఇది దానికి స్పష్టమైన నిదర్శనం" అని బండి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బిక్షపతి, నరసింహ యాదవ్, బాలరంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ పోలీసుల మెరుపు ఆపరేషన్

- మూడు గంటల్లోనే పది తులాల బంగారం తిరిగొచ్చింది!




**కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (నగర నిజం ప్రతినిధి):** ప్రజల నమ్మకానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు కేపీహెచ్‌బీ పోలీసులు! చురుకైన విచారణతో కేవలం మూడు గంటల్లోనే కోల్పోయిన పది తులాల బంగారాన్ని తిరిగి తెచ్చి యజమానికి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే ఎ బచుపల్లి నివాసి, ఐటీ ఉద్యోగి కె. సతీష్ తన కుటుంబంతో కలిసి నవంబర్ 19న కేపీహెచ్‌బీ బస్‌స్టాప్ వద్ద ప్రయాణిస్తుండగా, బ్యాగులో ఉన్న బంగారం తప్పిపోయింది. వెంటనే ఫిర్యాదు చేసిన సతీష్ సమాచారంపై కేపీహెచ్‌బీ పోలీస్ క్రైమ్ టీమ్ దూకుడు ప్రదర్శించింది. ఆధునిక సాంకేతికత, సీసీ కెమెరాల సహాయంతో మెరుపువేగంతో దర్యాప్తు జరిపి, మూడు గంటల్లోనే బంగారం గుర్తించి యజమానికి అందజేయడం పోలీసుల నిబద్ధతను స్పష్టంగా చూపించింది. తమ ఆస్తి తిరిగి అందుకున్న సతీష్ కుటుంబం ఆనందంతో ఉప్పొంగి, కేపీహెచ్‌బీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా భద్రతకు అంకితమైన విధంగా వ్యవహరించిన పోలీసుల ఈ చర్యను స్థానికులు విశేషంగా ప్రశంసిస్తున్నారు. ప్రజల విశ్వాసమే మా శక్తి అని చెప్పినట్లు, కేపీహెచ్‌బీ పోలీసులు మరోసారి తమ కర్తవ్యనిబద్ధతను నిరూపించారు!

# జనవిజ్ఞాన వేదిక అద్వర్యంలో విద్యార్థులకు చెకుముఖి పోటీలు





కొల్లాపూర్ నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్షలు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పానుగల్ నందు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పానగల్లు మండల విద్యాశాఖ అధికారి ఆనంద్, స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు శ నాగలీల, విజయలక్ష్మి హాజరయ్యారు. ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ... జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ వ్యక్తిగత జీవితంలో విజయవంతంగా ముందుకు వెళ్లడానికి ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సంస్థకు వారు అభినందనలు తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక అనేక వినూత్న కార్యక్రమాలు చేస్తూ విద్యార్థుల్లో సమాజంలో అనేక మార్పులు తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నిస్తుందన్నారు.

# పదవతరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలి

- **డీఈఓ రమేష్ కుమార్**

**కొల్లాపూర్ నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని కోర్టు వీధిలోని ప్రాథమిక పాఠశాల, గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఎల్లూరు ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరగిరి ప్రాథమిక పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.పాఠశాలలతో పాటు గాంధీ మెమోరియల్ పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని డిఇఓ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉన్నత పాఠశాలను సందర్శించి సబ్జెక్టులలో గల సిలబస్ పూర్తిగా అయ్యాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం వివరాలపై అడిగి తెలుసుకొని విద్యార్థులకు అందించే ఆహార పదార్ధాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ..... విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని డిఇఓ రుచి చూశారు. కేజీబీవీ విద్యార్థుల ఇంటర్, పదో తరగతి సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పరిశీలించి సలహాలు సూచనలు అందజేశారు. మార్చి 16 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున,మెరుగైన ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను పరీక్ష కాలపరిమితిలో సమాధానాలు రాసేలా ప్రతిరోజు కొంత సమయంలో చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలని, ప్రతి రోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు. అమరగిరి పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డీఈఓ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 'విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి'

- విద్యార్థులు విద్యారంగంలో ఉన్నతంగా ఎదగాలి
- బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి
- ఆరుట్ల మోడల్ స్కూల్లో నోట్ పుస్తకాల పంపిణీ




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 ( నగరనిజం ) :** విద్యార్థులు డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉండాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అన్నారు. ఆన్లైన్ గేమ్ లకు బానిసలు కావొద్దన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యారంగంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎదుగుదలకు అడ్డు పడుతున్న డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలని కోరారు. డ్రగ్స్ అంతమే బీఆర్ఆర్ ఫౌండేషన్ యొక్క అంతం అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదిలో 570 మార్కులు సాధిస్తే వారికి బీఆర్ఆర్ ఫౌండేషన్ తరపున రూ. 25 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము, ఫౌండేషన్ సభ్యులు బూడిద నర్సింహ రెడ్డి, మంగ ఐలేష్, గోపాల్, ఎండీ సద్దాం హుస్సేన్, వెంకటేష్, సాయి గౌడ్, బూర పవన్, భాను, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండాలి..

- మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి.



**మొయినాబాద్, నవంబర్ 21(నగర నిజం):** భవన నిర్మాణ కార్మికులు సెంట్రింగ్ యూనియన్ కార్మికులు ఐకమత్యంగా కలిసి పని చేసుకోవాలని మొయినాబాద్ సిఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు మొయినాబాద్ మండలంలోని భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు బుర్ర శంకరయ్య ఆధ్వర్యంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ పవన్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా సిఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు చెడ అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడవాలని తెలిపారు కార్మికులంతా పనిచేసుకొని కుటుంబ సభ్యులతో ఉండాలని పేర్కొన్నారు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు సమస్యలు ఉన్నప్పుడు యూనియన్ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెలిపితే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు యూనియన్ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు బుర్ర శంకరయ్య ప్రధాన కార్యదర్శి రవి సాగర్ కోశాధికారి మౌనాకర్సాగర్ మేస్త్రీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


## మహేశ్వరం డీసీపీగా కె. నారాయణ రెడ్డి



**మహేశ్వరం,నవంబర్ 21, (నగరనిజం) :** మహేశ్వరం జోన్ నూతన డీసీపీగా కె. నారాయణ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే, అధికారికంగా పదవి బాధ్యతలు ఇంకా స్వీకరించాల్సి ఉంది.ఇక ఇప్పటివరకు మహేశ్వరం జోన్ డీసీపీగా పనిచేసిన సునీత రెడ్డి బదిలీపై మరో విభాగానికి వెళ్లారు. కొత్తగా నియమితులైన నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తే, మహేశ్వరం డిసిపి జోన్‌లో శాంతి భద్రత నిర్వహణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారని పోలీస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మహేశ్వరం జోన్‌లో పోలీసులు, ప్రజలు కలిసి పనిచేసేలా కొత్త డీసీపీతో మరిన్ని భద్రత చర్యలు తీసుకోబడతాయని ప్రజలనుండి ఆశాభావం వ్యక్తమవుతోంది.

## “దళితుడు చదువుకుంటే... రాజవంశాలు వణుకుతాయి!”

- మెకాలే కాదు సమస్య... చదువుకున్న దళితుడే వారి కంటకము!




**కుత్బుల్లాపూర్, (నగర నిజం ప్రతినిధి):** సమస్య మెకాలే కాదు ు అది ఒక సాకు మాత్రమే!అసలు సమస్య చదువు.అందరూ చదువుకోవడం, అందరికీ విద్య హక్కు రావడం అదే కొందరి దిమ్మతిరిగే భయం!మెకాలే ఆలోచన, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు ఉండాలి అన్న స్ఫూర్తి,ఇప్పటికి కొందరి కడుపు మంటగా మారింది.ఎందుకంటే, అందరూ చదువుకుంటే “మా గొడ్లను ఎవరు కాస్తారు?”“మా ఇంట్లో చాకిరీ ఎవరు చేస్తారు?”“మా పొలాల్లో దాసులా ఎవరు బతుకుతారు?”“మా ముందు తలవంచి నిలబడే వాళ్లు ఎక్కడ?”అన్న ప్రశ్నలతో కొందరు తల తిప్పుకుంటున్నారు!ఇది మతం మీద ద్వేషం కాదు,క్రీస్తు మీద కోపం కాదు,అల్లా మీద రోషం కాదు,విదేశాల మీద వ్యతిరేకత కాదు.వారి అసలు ద్వేషం దళితుల మీదే!దళితులను అక్కున చేర్చుకునే ప్రతి ఆలోచన వారికి శత్రువు.దళితుల అభివృద్ధికి మార్గం చూపే ప్రతి సిద్ధాంతం వారికి భయం.క్రైస్తవం, ఇస్లాం, రిజర్వేషన్లు ఇవన్నీ కేవలం సాకులు మాత్రమే.వారి గుండె దహనానికి అసలు కారణం ఒక్కటే ఒకప్పుడు తలదించుకుని నిలబడినవాడు ,ఇప్పుడు తలెత్తి మాట్లాడడమే!ఒకప్పుడు “ఒరేయ్ ఒసేయ్” అని పిలిస్తే పరిగెత్తుకొచ్చినవాడు,ఇప్పుడు “ఏమండి సార్” అని గౌరవంగా పలకరించడమే వారి హింసకు కారణం!ఒకప్పుడు బిక్షతో బ్రతికినవాడు,ఇప్పుడు స్వతంత్రంగా నిలబడడమే వారి కోపానికి మూలం!చదువుకున్న దళితుడు–అదే వారికి భయం!అతని ఎదుగుదలే వారి దుర్వాసన!అతని చైతన్యమే వారి నిద్రకు శత్రువు!దళితుడు నిలబడ్డాడు, తలెత్తాడు, ఇక అతన్ని కూల్చలేరు... మట్టిపాలు చేయలేరు.అది చరిత్ర నిర్ణయం!

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

- రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు
- బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన బాధితులకు నష్టపరిహారాన్ని అందజేసిన స్పీకర్
- తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు
- తెలంగాణ ఆడబిడ్డలందరికీ అన్నగా రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యం...
- మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 నగరరిజం : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు .శుక్రవారం దారూర్ మండలంలో చేవెళ్ల సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రులైన కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి, దారూర్ కు చెందిన బేగరి నాగలక్ష్మి, చెంగోల్ నందినిలకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ...పండుగలకు, మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమున్నారు. రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అందుకే అనేక పథకాలు మహిళలకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేస్తున్నారని సభాపతి పేర్కొన్నారు.మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని, అందరూ కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు.పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని ఆయన అన్నారు.

గత ప్రభుత్వ అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద వేయడం వలన నెలకు 6 వేల ా 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నర్సింలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# శంషాబాద్‌లో ఆటో వాలాల ఆగడాలు

- రోడ్లపై ఇష్టా రాజ్యాంగా ఆటోలు నిలుపుతూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్న ఆటో డ్రైవర్లు
- కెపాసిటీకి మించి ఆటోలో ప్రయాణికుల తరలింపు
- ఆటో డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు





**రాజేంద్రనగర్,నవంబర్ 21 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో ఆటో డ్రైవర్ల ఆగడాలు ప్రయాణికులకు చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ట్రాఫిక్ రూల్స్, గీల్స్ జాంతానై అంటూ అంతా మా ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను పార్కింగ్ చేయడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా కెపాసిటీకి మించి ప్రయాణికులను తరలిస్తూ చెలరేగిపోతున్నారు. మరోవైపు ఆటో డ్రైవర్ల ఆగడాలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు అయ్యాక శంషాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారింది. శంషాబాద్ ఆర్టీసీ చౌరస్తా తో పాటు వివిధ రూట్లలో ఇరుకైన రోడ్ల కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు శంషాబాద్ లో ఆటోవాలాల ఆగడాలు ట్రాఫిక్ సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా నడిరోడ్డుపై వాహనం ఆటోలను నిలుపుతూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద అసలే రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల బస్టాండ్ లోకి బస్సులు రావాలన్నా.... వచ్చిన బస్సులు బయటికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి తోడు ఆటో డ్రైవర్లు ఆర్టీసీ బస్టాండ్ లోకి బస్సులు మల్లే ప్రదేశంలో ఇష్టానుసారంగా ఆటోలు నిలుపుతూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ చౌరస్తా వద్ద ఒక క్రమ పద్ధతిలో కాకుండా బస్సులు వెళ్లే ప్రదేశంలో ఆటోలు నిలుపుతుండడం వల్ల బస్టాండ్ లోకి బస్సులు రావడానికి పోవడానికి తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మరోవైపు శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ వెళ్లే దారిలో ఆటో డ్రైవర్లు అంతా మా ఇష్టం అన్నట్లుగా రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలుపుతుండడం ట్రాఫిక్ సమస్యను మరింత జటిలం చేస్తోంది. ఇదిలా ఉండగా ప్యాసింజర్ ఆటోల్లో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా కెపాసిటీకి మించి ప్రయాణికులను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్యాసింజర్ ఆటోలో ముగ్గురు లేదా,నలుగురు ప్రయాణికులను మాత్రమే తరలించాల్సి ఉంటుంది. కానీ శంషాబాద్ లో ఆటో డ్రైవర్ల తీరు ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తుండడంతో ఒక్కో ఆటోలో 8 నుండి 10 మంది ప్రయాణికులను తరలిస్తున్నట్లుగా స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. కెపాసిటీకి మించి ప్రయాణికులను తరలిస్తుండడంతో అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఆటో డ్రైవర్లు ఆగడాలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఇష్టానుసారంగా రోడ్లపై ఆటోలను నిలుపుతూ ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత

- బాల్య వివాహాలు చట్టరీత్య నేరం
- ఐసీడీఎస్ సుపర్ వైజార్ కల్పన
- కేజీవీవీ పాఠశాలలో బాల్య వివాహాలపై సదస్సు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21 ( నగరనిజం ) :** బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్పన అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఐసీడీఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...18 సంవత్సరాలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. బాల్య వివాహం జరిపించడం నేరమన్నారు. చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలు ఎవరైనా చేస్తుంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని, అనారోగ్యం పాలవుతారన్నారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం విధ్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, రంగోలి, తదితర ఆటలు నిర్వహించి బహుమతులను అందజేశారు. బాల్య వివాహాలు నిషేధించండి... బాల్యాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, యాదమ్మ, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా టెలి కమ్యూనికేషన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్







**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) నవంబర్ 21,** రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కళ్లెం శేషి రెడ్డి, భద్ర చారి పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE